# నగల పెట్టె

ఎన్నేళ్ళ అపురూప సేకరణో
పెట్టె నిండి పోతోంది!
అనుభూతుల హారాలు
భావాల బంగారు గాజులు
ఆలోచనల లోలాకులు
ఊహల వడ్డాణం
అక్కడక్కడా
కలల రవ్వలద్దీ...అచ్చంగా నీ కోసమే!
అన్నీ ధరించి
ఆకస్మిక వైభవాన్ని
నీకు పరిచయం చేస్తే..
ఏదీ నాక్కావాల్సిన ఆమోదం ??
తిరిగి అవన్నీ
పెట్టెలోకి యధాతధంగా..
నన్ను నేను బందీ చేసుకున్నట్టు..
తాళాన్ని జీవనారణ్యంలోకి విసిరేసి
విజయగర్వంతో
నన్ను చూసిన నీ కళ్ళలో విస్మయం..
అస్తిత్వానికి ప్రతీకగా
ఇంకా నా ముక్కున
మెరుస్తున్న ముక్కుపుడక!!

- నిషిగంధ